జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన పుష్పలత!

విశాలాంధ్ర - నరసన్నపేట : జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడా పోటీలకు ఆర్. పుష్పలత ఎంపికయింది. ఇటీవల విజయవాడలో నిర్వహించే ఉమెన్స్ ఫుట్బాల్ సెలక్షన్స్ ట్రైల్లో పాల్గొన్న పుష్పలత ఈనెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు నోయిడాలో నిర్వహించే జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీల్లో పాల్గొంటుందని నేషనల్ ఫుట్బాల్ అసోసియేషన్ మెంబర్లైన, రాజేష్, రవి, రమేష్, సుగుణ తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఎంతో మంది ఫుట్బాల్ క్రీడాకారులను తయారుచేసిన కోచ్, రాజేష్ కు, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పుష్పలత జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,. డా.వి.లతతో పాటు కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

అభివృద్ధిలో జిల్లా అగ్రగామిగా నిలవాలి : వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, సహకార, పశు సంవర్థక, డెయిరీ అభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసన సభ్యులు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి ఆయన అభిప్రాయ సేకరణకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజన్ ప్రతీ ఒక్కరికీ అవసరమన్నారు. 2020 విజన్ డాక్యుమెంట్ ప్రకారం హైదరాబాద్ ను అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేసినట్లు వివరించారు. అందరి కృషితో ప్రపంచంలో భారతదేశం నంబర్ ఒన్‌గా నిలవాలన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతులు, విద్యార్థులు, వ్యాపార వేత్తలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛ సంస్థలు, తదితరులు నుండి అభిప్రాయాలు సేకరించాలని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన ప్రాంతంగా ఉన్న పేరును తొలగించేందుకు జిల్లాలో ఉన్న అన్ని వనరులను వినియోగించుకొని జిల్లాను అభివృద్ధి చేసుకొని జిల్లాను అగ్రగామిగా నిలపాలని పేర్కొన్నారు. జిల్లాలో కేంద్ర మంత్రి, ప్రజాప్రతినిధులు, యవకులైన అధికారులు ఉన్నందు వలన మరింత ఉత్సాహంగా పనిచేయొచ్చని చెప్పారు. జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవనం శాఖల ద్వారా వృద్ధి సాధించవచ్చని చెప్పారు. వ్యవసాయానికి శత శాతం డ్రోన్ల వినియోగాన్ని పెంచుకోవాలని చెప్పారు. పామాయిల్ సాగును అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. తీరప్రాంతం జిల్లాలో అపారంగా ఉన్నదని దానిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. బుడగట్లపాలెం పూర్తి చేయుటకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మూలపేట పోర్టు వచ్చే జూన్ 12నాటిక ఒక షిప్ వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్నం నుండి భోగాపురానికి, భోగాపురం నుండి మూలపేట పోర్టుకు రహదారి ఏర్పాటు చేస్తే తీర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు భూసేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రం పలాస, మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రానికి రిఫైనరీ వచ్చిందని, దీనిని జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. జిల్లాలో రిఫైనరీ ఏర్పాటు చేస్తే జిల్లా రూపురేఖలు మార్చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లి మాట్లాడుతూ వికసిత్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర - 2047 పై ఇప్పటి వరకు 1.24 లక్షల మంది నుండి స్పందన వచ్చిందని అభిప్రాయ సేకరణలో రాష్ట్ర స్థాయిలో జిల్లా ముందంజలో ఉందన్నారు. వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర -2047పై ఇప్పటి వరకు జిల్లాలో వివిధ వర్క్ షాప్ లు నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఆమదాలవలసలి నియోజకవర్గ శాసన సభ్యులు కూన రవి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ప్రధానంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న జలవనరుల ప్రాజెక్టులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటలను ప్రోత్సాహించాలన్నారు. సోలార్ పవర్ ను ప్రోత్సాహించాలని, జిల్లాలో పవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేదని, దానిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గ శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ద్వారా ఏర్పాటైన కంపెనీల్లో ఉద్యోగాలు కావాలంటే నైపుణ్యాభివృద్ధి స్కిల్స్ అడుగుతున్నారని, గ్రామాల్లో ఉన్న యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి 500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ఈ వర్క్ షాప్ లో నరసన్నపేట నియోజకవర్గలి శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, శాసన మండలి సభ్యులులి నర్తు రామారావు, జిల్లా అధికారులు సిపిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, ఎపిఎంఐపి డిడి శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, పట్టు పరిశ్రమ శాఖ ఎడి రాజేంద్ర ప్రసాద్, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐలోకి రాధాకుమారి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : సీపీఐ పార్టీలోకి నందూరి రాదాకుమారి చేరారు. శుక్రవారం జరిగిన పార్టీ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నూతన కలెక్టరేట్‌ను సత్వరమే పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ ను సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గుత్తేదారును ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వికసిత్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర-2047 వర్క్ షాప్ అనంతరం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలు ఒకే ప్రాంగణంలో ఉంటే విధంగా నూతన కలెక్టరేట్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఒక వ్యక్తి వివిధ శాఖల అధికార్లను కలవాలని వస్తే అలాంటి వ్యక్తికి నూతన కలెక్టరేట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. బ్రిటీష్ కాలంలో నిర్మించిన ప్రస్తుత కలెక్టరేట్ ప్రతీ యేదాది మరమ్మతులు చేయడం జరుగుతుందని, ఆ విధంగా చేయడం వలన నిదులు వృదా తప్ప శాశ్వత పరిష్కారం లభించదన్నారు. అందుకే ప్రభుత్వ అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేటట్లు రూపకల్పన చేసి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంఖు స్థాపన చేసినట్లు చెప్పారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో నాగావళి నది ఒడ్డున నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. సాంకేతిక కారణాల వలన ఆగిందని, ఈ రోజే గుత్తేదారుతో నిర్మాణం పూర్తి చేయడంపై మాట్లాడి సత్వరమే పూర్తి చేస్తే వస్తున్న జనవరి నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఈ సందర్భనలో శాసన మండలి సభ్యులు నర్తు రామారావు, శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, కూన రవి కుమార్, గొండు శంకర్, నడికుదిటి ఈశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మేఘవరం ఫీల్డ్ అసిస్టెంట్లుపై విచారణ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న గంట గోవిందరావు, సూరాడ శ్రీదేవిలపై, శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకం ఎపిడి శైలజ విచారణ చేపట్టారు. ఈ నెల 25 న పై ఇద్దరి ఫీల్డ్ అసిస్టెంట్లు పై మేఘవరము పంచాయితీ మాజి సర్పంచ్ పరపటి కళ రాజశేఖర రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల యువత ఉపాధ్యక్షులు సూరాడ రాయుడు జిల్లా కలెక్టరు కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేఘవరం సచివాలయంలో విచారణ చేపట్టారు.

దూర ప్రాంతాల ప్రజలు గమనించాలి

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో ఉన్న జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దూర ప్రాంతాల ప్రజలు అందరికీ ఆస్పత్రిలో చిన్నపిల్లలకు సంబంధించిన బర్త్ సర్టిఫికెట్లు, మృతి చెందిన డెత్ సర్టిఫికెట్లు, వికలాంగులకు సందరన్ సర్టిఫికెట్లు మొదలగు సర్టిఫికెట్లకు సంబంధించిన సర్వీసుల ను ఆస్పత్రిలో ప్రతిరోజు ఉదయం 11:30 నిమిషాలకు మొదలై 4:30 నిమిషాలు వరకు సేవల జరుగుతున్నాయని, దీనిని దూర ప్రాంతాల ప్రజలు గమనించాలని జిల్లా ఆస్పత్రి సూపరింటేండెంట్ డాక్టర్ బి సూర్యారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉండడం వలన ఈ సేవలకు సంబంధించిన సిబ్బందిని సరిదిపెడుతున్నట్లు తెలిపారు.

ఘనంగా కంచికామాక్షి అమ్మవారి పూజలు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం కేంద్రం వజ్రపుకొత్తూరు గ్రామంలో శ్రీ కంచికామాక్షి అమ్మవారి గుడి ఆవరణలో దేవి నవరాత్రులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం రెండో రోజు కంచి కామాక్షి అమ్మవారికి విశ్వబ్రాహ్మణులు ఘనంగా పూజలు నిర్వహించామని ఆ సంఘం అధ్యక్షులు లక్కోజు ధర్మారావు తెలిపారు. అనంతరం అమ్మవారిని దర్శించికొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బైపల్లిలో గ్రామసభ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం బైపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, సర్పంచ్ డొంక ఉషా ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయ కులు తెప్పల చాణుక్య, బొంపల్లి శివకుమార్‌లు మాట్లాడుతూ దసరా సందర్భంగా గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, వీధి దీపాలు, మురికికాలువ మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్‌కు కోరారు. కార్యక్రమంలో దున్న నాగ, వినోద్, చీగటి కామేశ్వరరావు, సి.ఎఫ్ హైమావతి, రవిలు పాల్గొన్నారు.

బ్రహ్మాస్త్రంతో పురుగులు నివారణ



విశాలాంధ్ర - కవిటి : వరికి ఆశించిన పురుగులను బ్రహ్మాస్త్రంతో ప్రకృతి పద్దతిలో నివారించవచ్చునని ప్రకృతి వ్యవసాయ యూనిటు ఇన్చార్జి తులసయ్య అన్నారు. కవిటి మండలం శిలగాం గ్రామంలో రైతులకు బ్రహ్మాస్త్రం తయారిపై అవగాహన కల్పించారు. 10 లీటర్ల నీరు,5 రకాల ఆకులు ఒక పాత్రలో వేసి 5 పొంగులు వచ్చేవరకు ఉడికించాలి.దీన్ని 200 లీటర్ల నీటిలో 6 లీటర్ల కషాయం కలుపుకొని 10 లీటర్ల ఆవు మూత్రం కలిపి ఒక ఎకరా పైరుకు పిచికారి చేసుకోవాలని సూచించారు. శ్రీకాళీ మాత మహిళా సంఘం సభ్యులు, మహిళా రైతులు, ఐసిఆర్పి సంతోషి, లీడ్ ఫార్మర్ జయ పాల్గొన్నారు.

నూతనం మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలి

పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని, సంపూర్ణ మద్యపాన నిషేధం వైపుగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బదకల ఈశ్వరమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం పలాస సూది కొండ కాలనీ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరిగిన రోజుల్లో రాష్ట్రంలో నేరాల సంఖ్య,ప్రమాదాల సంఖ్య కూడా తగ్గిందని కుటుంబాల ఆదాయం పెరిగి ప్రజలలో కొనుగోలు శక్తి పెరిగిందని గుర్తు చేశారు. ప్రజల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్న నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారంలోకి రాక ముందు ఒక మాట..వచ్చిన తర్వాత మరొక మాట %ఋఖువఘట%5 మాట్లాడడం పాలకులకు అలవాటైందని విమర్శించారు. నూతన మద్యం పాలసీ విధానంలో మద్యంపై వచ్చే ఆదాయం ప్రభుత్వానికి కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పటమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశం అన్నారు. రాష్ట్రం మద్యం వరదలై పారడం ద్వారా వచ్చే ప్రజల ఆదాయాన్ని లూటీ చేసి, ప్రైవేటు కాంట్రాక్టర్లు కు కట్టబెట్టడం తప్ప ఇందులో ప్రజాసంక్షేమం ఏమీ లేదన్నారు.రాష్ట్రంలో షాపుల సంఖ్య 2900 నుండి 3600 కి పెంచి ప్రజల సంపాదనని లూటీ చేసి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశమని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వంశధార కాలువపై ఆక్రమణలు తొలగించరా.. రైతులు ఆందోళన

విశాలాంధ్ర - జలుమూరు : రైతులకు సాగునీరు అందించే వంశధార ప్రధాన ఎడమ కాలువ రోజురోజుకు అక్రమ ఆక్రమణలకు గురవుతున్న సంబంధిత అధికారులు చూస్తున్న పట్టించుకోకపోవడం రైతులు ఆందోళన వ్యక్తపరిస్తున్నారు రాణ జంక్షన్ నుండి పెద్దదూగం జంక్షన్ వరకు ప్రధాన ఎడమ కాలువపై ఆక్రమణల జోరు పెరిగింది గతంలో చిన్న చిన్న టెంట్లు వేసుకున్న వ్యక్తులు నేడు భవన నిర్మాణాలు చేపట్టారు ఇష్ట రాజ్యంగా భవన నిర్మాణాలు జరుగుతుంటే సంబంధిత వంశధార అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం రైతుల ఆందోళన వ్యక్తపరిచారు నీటి మనుగడ కోసం కట్లు గట్టిగా ఉండాలని ప్రభుత్వం మరియు ఆ శాఖ చూడవలసిన బాధ్యత ఉన్నప్పటికీ గట్లపై నచ్చిన విధంగా కట్టడాలు చేపట్టడంతో ఏ క్షణంలో ఈ గట్లు కూలిపోతాయేమోనని రైతులు ఆందోళన వ్యక్తపరిచారు అనేకసార్లు అధికారులు వచ్చి చూసిన నోటీసులు ఇచ్చిన వారు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ గా ఉన్నట్లు ఉన్నారు అధికారులు దగ్గరుండి పరిశీలించి గట్లు కూలకముందే ఈ ఆక్రమణ తొలగించాలని రైతుల కోరారు.

నారాయణ వలస సంత కేంద్రంగా..

- ఆవుల అక్రమ రవాణా... సోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - జలుమూరు : ఆంధ్ర ఒడిషా ప్రాంతాల నుండి అక్రమంగా దిగుమతి అవుతున్న ఆవులను కోటబొమ్మాళి, జలుమూరు మండల సరిహద్దులో ప్రతి గురువారం జరిగే నారాయణ వలస సంత కేంద్రం నుండి అనేక ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. గతంలో భారీ లారీల్లో తెలంగాణ ఆంధ్ర సరిహద్దులకు తరలించిన ఈ వ్యాపారం ఇటు పోలీసులక పశుగణ సంస్థ అభివృద్ధి ఆశీస్సులతో చిన్న చిన్న వ్యానులతో సంత నుండి సుధీర్ ప్రాంతాలకు తరలిస్తూ అక్కడి నుండి కంటమ్స్ లారీ తో ఎగుమతి చేస్తున్నారని ఆరోపణలు వినివిస్తున్నాయి. బుధవారం నాటికి సంత పరిసర ప్రాంతాలకు అటు ఒరిస్సా ఇటు ఆంధ్ర సరిహద్దుల నుండి మూగజీవాలను చేరుస్తున్నారని, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ముస్లింలు సోదరులు ఇక్కడ వ్యాపారులకు మధ్య దళారులుగా పెట్టుకుని వ్యాపారం జోరుగా సాగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గురువారం నాడు సంతలో ఆవులపై ఇతర మూగజీవాల గొర్రెలు మేకలపై కనీసం పర్యవేక్షించవలసిన పశుగణ పర్యవేక్షణ సిబ్బంది పోలీస్ శాఖ పరిశీలించకపోవడంపై విచ్చలవిడగా ఈ వ్యాపారానికి అడ్డు లేకుండా పోయిందని పలువురు అటున్నారు.

ఎస్పీని కలిసిన గొండు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ వారిని శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలోని బాలల హక్కుల సంరక్షణకు సమీక్ష, సమావేశాలు నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థ పూర్తి స్థాయిలో నిర్మూలనకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.వి రమణ,బాలల సంక్షేమ సమితి కమిటీ చైర్మన్ యు.శ్రీలక్ష్మి, మహిళ, శిశు సంక్షేమ శాఖ పిడి. బి.శాంతి,తదితర అధికారులు, ప్రతినిధులు ఉన్నారు.

కాపు తెంబూరులో ప్రత్యేక మండపాల్లో దుర్గమాత

విశాలాంధ్ర - నందిగాం : వేడుకగా దసరా ఉత్సవాలు నందిగామ మండలంలోని నందిగాం, నర్సిపురం, కాపు తెంబూరు గ్రామాల్లో భక్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. శుక్రవారం బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దుర్గామాత దర్శనమిచ్చింది.

కార్పొరేషన్ డైరెక్టర్‌గా సీర రమణయ్య ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా పీలా గోవింద్ సత్యనారాయణ ప్రమాణ స్వీకారం మహోత్సవం శుక్రవారం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌గా సీర రమణయ్య కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సీర రమణయ్య ఈ అవకాశం కల్పించినందుకు టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి, కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి, నియోజవర్గ ఎమ్మెల్యే అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇసుక అందుబాటులోకి తీసుకురావాలి

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఉచితంగా ఇసుక అందజేస్తామని చెప్పారు. నేడు అధిక రేట్లు చెల్లించగలిగిన కొద్దిమందికి మాత్రమే ఇసుక లబిస్తుంది. అత్యధిక మందికి ఇసుక లబించక నిర్మాణ పనులు ఆగిపోయాయి. భవణ నిర్మాణ కార్మికులు కు పనులు లేవు. అర్థ ఆకలితో కార్మికులు ఉన్నారని తక్షణం ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం తహాశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు, సిపిఎం కమిటీలు ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం ఒక ట్రాక్టర్ తలకట్టు లోడు ఇసుక రూ.8,500లకు బ్లాక్ లో అమ్ముతున్నారు అంటే ప్రభుత్వం ఫ్రీ ఇసుక నినాదం ఏమైందని అన్నారు. పేదలు, కార్మికులు ఓట్లు తీసుకుని ధనవంతులుకు, బ్లాక్ మార్కెట్ వారికి అనుకూలంగా ప్రభుత్వ సేవలు ఉన్నాయని అన్నారు. తక్షణం ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని నినాదాలు చేశారు.అనంతరం తహాశీల్దార్ అనుమతితో సీనియర్ అసిస్టెంట్ వారికి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయ కులు కొల్లి యల్లయ్య, బగాది వాసుదేవరావు, సిఐటియు నాయకులు సత్తారు ఉత్తర, సత్తారు వేణు, బమ్మిడి అప్పన్న, తిర్లంగి అప్పన్న, హరిబాబు, గూన త్రినాథ్, క్రిష్ణ, మల్లేసు పాల్గొన్నారు.

నిబంధనలు భేఖాతర్...

విశాలాంధ్ర - ఆమదాలవలస : సెలవుల్లో పాఠశాల తరగతులు నిర్వహించ రాదని ఓవైపు ప్రభుత్వం మరోవైపు విద్యా శాఖ అధికారులు బాలల హక్కుల కమిషన్లు ఎంతగా చెబుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. మరి ఈ దారుణమైన విషయం ఏమి టంటే ప్రభుత్వ పాఠశాలలే ఆ నిబంధనలను పాటించకపోవడం పట్ల సర్వత్ర చర్చ జరుగు తుంది. పాఠశాలలకు అక్టోబర్ 3 నుంచి 13 వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించారు. ఈ సెలవులలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లో తరగతులు నిర్వహించరాదని విద్యాశాఖ అధికారులు మొత్తుకున్నారు. అయినా పట్ట ణంలోని లక్ష్మీ నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ నిబంధనలను భే ఖాతర్ చేస్తు న్నారు. ఈ క్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం పట్టణంలో శుక్రవారం తనిఖీలు నిర్వహిం చారు. తొలుత గేటు లో ఉన్న అశోక పబ్లిక్ స్కూల్ కు వెళ్లారు. అక్కడ పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించటం పక్కాగా పట్టుకున్నారు. యాజమాన్యాన్ని గట్టిగా ప్రశ్నించారు. మరోసారి ఎలా జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించి వది లేశారు. ఈ విషయం తెలిసి మెట్టక్కి వలస లో ఉన్న పాఠశాల, బ్రిడ్జ్ వద్ద ఉన్న మరో పాఠశాల యాజమాన్యం పదవ తరగతి విద్యార్థులను వెంటనే విడిచిపెట్టే సింది. దీంతో ఆయన చేసేదిలేక వెంటనే వెను తిరిగారు. మరోవైపు లక్ష్మీ నగర్ పాఠశాల విద్యార్థులను కూడా విడిచి పెట్టేశారు. ప్రతి సారి ఇలాగే పట్టణంలోని లక్ష్మీ నగర్ పాఠ శాలతో పాటు కొన్ని ప్రైవేటు పాఠశాలలో సెలవుల్లో తరగతులు నిర్వహించటం విమ ర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఈ విధానా నికి (ద్వారణికి) ఫుల్స్టాప్ పెట్టాలని విద్యా ర్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేరుకే పాన్ షాప్..

- అక్కడ అమ్మేది మద్యం సీసాలు - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - జలుమూరు : గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు అదుపు చేయాలని ఎన్నో ప్రకటనలు గుప్పిస్తున్న రోజురోజుకు గ్రామాల్లో బ్రాందీ ఏరులై పారుతున్న పట్టించుకునే అధికారులు లేరని సర్వస్త్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి గ్రామంలో ఉన్న పాన్ షాప్లు పేరికే తప్ప అందులో అమ్మేది మద్యం అని ప్రతి గ్రామంలో వినిపిస్తుంది పాన్ షాప్ లో రోజుకి 100 రూపాయలు లాభం వస్తే మద్యంపై వేల రూపాయలు వస్తున్నాయని కనుకనే వ్యాపారులు దీనినే ముఖ్య వ్యాపారంగా ప్రజల వద్ద దోచుకుంటూ వేల రూపాయలు కూడబెట్టుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. జలుమూరు, సారవకోట మండలాల్లో అనేక గ్రామాల్లో వందలాది బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని అక్కడే ఇష్ట రాజ్యంగా అమ్మకాలు సాగిస్తున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జలుమూరు మండలం చల్లవానిపేట గ్రామం మండల కేంద్రం సార్వకోట బుడితి గ్రామాల్లో దారుణంగా అమ్మకాలు సాగిస్తున్నారని ఈ విషయం అధికారులకు తెలుసో తెలియదో గానీ ఈ వ్యాపారులు మాత్రం ధీమాతో ఉన్నారు అధికారులు అంటేనే లెక్కలేని విధంగా బెల్టు షాపు దుకాణదారులు చూస్తున్నారు ఇప్పటికైనా అధికారులు నెగవేసి పేదల దగ్గర నుండి దోచుకుంటున్న ఈ బెల్టుస్ ఆఫ్ యజమానులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ



విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర మంత్రి కింజరాపు. అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు.రామ్మోహన్ నాయుడు ఆదేశాలు మేరకు మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు బగాది.శేషాగిరిరావు సూచనలతో 2024-2025 ఉపాధి హామీ పనులకోసం మండలంలో గూడేం పంచాయతీలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. అనంతరం గ్రామాలలో పనులను గుర్తించి ఉపాధి హామీ పథకంలో చేసేందుకు గ్రామములో పనులు కోరుతున్న వేతనదారులందరికీ 2024- 25 ఆర్థిక సంవత్సరం ఈ పథకం ద్వారా 100రోజుల ఉపాధి కల్పించడానికి అవసరమైన పనులు ను ప్రజలు సమీక్షలు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులైన బాలల అభ్యున్నతిపై బాలల హక్కుల కమిషన్ సమీక్ష

విశాలాంధ్ర - శ్రీకాకుళం : విభిన్న ప్రతిభావంతులైన బాలలకు వారి హక్కుల పరిరక్షణ లో భాగంగా జిల్లా విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ ఎటువంటి చర్యలు చేపడుతోందో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ శుక్రవారం సమీక్ష సమావేశాన్ని డిఆర్డిఎ కార్యాలయ ఆవరణలో గల విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించింది,ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కవిత,ఇతర అధికారుల నుండి వివిధ అంశాలపై ఆయన ఆరా తీశారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులైన బాలలు,బాలికలు ఎంతమంది, వీరికి వీల్ చైర్లు,చేతి కర్రలు,వినికిడి యంత్రాలు ఇంతవరకు ఎంత మందికి అందజేశారు, వీటిని అందించేందుకు లబ్ధి దారులకు ఎన్ని ప్రత్యేక క్యాంపులు,ఎక్కడెక్కడ,ఎప్పుడు ఏర్పాటు చేశారో అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం వీరికి ఎన్ని రకాల పించన్లు అందజేస్తోంది. ప్రత్యేక శిక్షణా కేంద్రం ఉందా, దివ్యాంగ పిల్లలను గుర్తించేందుకు ఎటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఈ పిల్లల విద్యనభ్యసించడానికి అవలంభిస్తున్న విధానాలపై ఆరా తీశారు. జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు వీరు సులువుగా చేరుకునేందుకు ప్రత్యేక ర్యాంపులు ఏర్పాటు చేసేలా ఎన్ని అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎన్ని స్కూళ్ళలో ఏర్పాటు చేసారో అధికారిక లెక్కలు కల్గి ఉన్నారా, జిల్లా ఈ బాలలపై పనిచేస్తున్న ఎన్జీఓల వివరాలు పై అడిగి తెలుసుకున్నారు,ఆర్టీసీ బస్‌ల్లో వీళ్ళకు కేటాయిస్తున్న ప్రత్యేక సీట్లు పై అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేశారా తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ జిల్లాలో శత శాతం విభిన్న ప్రతిభావంతులైన పిల్లల హక్కుల పరిరక్షణ,సంక్షేమానికి కట్టుబడి అన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ఈ పిల్లలు అధికశాతం ఏ అంశాల్లో ఎదుర్కొంటున్నారో గ్రహించేలా విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వానికి తమ కమిషన్ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కవిత, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మీ, సభ్యులు రమణ మూర్తి, గన్నెప్పడు,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.శాంతి శ్రీ,జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకట రమణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచాయతీ గుడ్డిమీద పేట వద్ద కోతకు గురైన రోడ్డుకు సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు శుక్రవారం మరమ్మతులు చేయించారు. దాసురాజు మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాలకు గుడ్డిమీదపేట గ్రామానికి వెళ్లే రహదారి మలుపు వద్ద నీటి ప్రవాహానికి రోడ్డు కోతకు గురైంది. దీంతో గత వారం రోజులుగా వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణానికి ఇబ్బంది ఏర్పడింది. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పైపులు ఏర్పాటు చేశామని, రహదారి మరమ్మతులు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు.నూకయ్య, వార్డ్ మెంబర్ గంట. భీమారావు, ఫీల్డ్ అసిస్టెంట ధనుంజయ, టిడిపి నాయకులు సూరాడ ధనరాజు, వీరభక్తులు, వల్లభరావు టీడీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులారా.. కళ్ళు తెరవండి..

- 3.09 ఎకరాల కొండ కాలువ స్థలాల్లో భారీ భవనాలు..!
- ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటారా..?

విశాలాంధ్ర-పలాస : పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల మధ్య ఉన్న నెమలి కొండ, సూది కొండల నుంచి పురుషోత్తపురం ఎర్ర చెరువుకు ప్రవహించే వరద కాలువ కిలోమీటరు పొడవు ఉంటుంది. ప్రస్తుతం ఈ వరద కాలువ మొత్తం కబ్జాలకు గురై కనుమరుగై వాటి స్థానంలో భారీ భవనాలు వెలుస్తున్నాయి. అక్రమార్కులు గత ఐదేళ్ల నుంచి అమ్మకాలు, కొనుగోళ్లు ప్రక్క సర్వే నెంబర్లు వేసి పక్కాగా రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. ఖాళీ స్థలాలపై పన్నులు వేస్తున్న మున్సిపల్ అధికార యంత్రాంగం ఇది ప్రభుత్వ కాలువ భూమి అని తెలిసి కూడా పన్నులు కట్టాలని ప్రశ్నలు వేయకపోవడం సర్వత్రా చర్చనీయాంశంకు దారితీస్తోంది. కొండ కాలువ మొత్తం 3.09 ఎకరాలు (ప్రభుత్వ రికార్డుల ప్రకారం) స్థలాల్లో భారీ భవంతులు వెలసి రెవిన్యూ అధికారులకు భయం పుట్టిస్తోంది. శివాజీనగర్ సరిహద్దులో ఉన్న ఈ కొండవాగు ప్రాంతం భూములు ఎంతో విలువైనవి. భారీ వర్షాలు, వరదలు , వచ్చినప్పుడు నెమలికొండ-సూదికొండ ప్రాంతంలో పడే నీరంతా ఈ వాగు ద్వారా పురుషోత్తపురం కాలనీకి అనుకొని ఉన్న ఎర్ర చెరువులోకి చేరుతుంది. అయితే ఇళ్ల నిర్మాణం జోరందుకోవడం వైకాపా ప్రభుత్వ హయాంలో దీనికి అడ్డుఅదుపు లేకపోవడంతో కాలువ భూములను సైతం పక్కా రిజిస్ట్రేషన్లు చేసి అమ్ముకున్నారు. సర్వేనెంబర్లు: 9లో 22 సెంట్లు, 12లో 25 సెంట్లు, 13లో 25 సెంట్లు, 26లో 53 సెంట్లు. 28లో 1.84 ఎకరాల్లో కాలువ విస్తరించి ఉంది. ఇది నెమలికొండకు ఒకవైపు ఉన్న కాలువ భూములు, మరో వైపు సర్వే నెంబర్లు 41, 42, 43, 44లో ఉన్న భూముల్లో రహదారి నిర్మించినట్లు రికార్డుల్లో ఉన్నాయి. మొత్తం వివాదమంతా 3.09 ఎకరాల్లోనే ఉంది. ఈ భూముల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని సాక్షాత్తు రెవిన్యూ అధికారులే చెబుతున్నారు. ఎందుకంటే కొండలో కురిసే భారీ వర్షాలకు నీరంతా ఆ కాలువల ద్వారా ప్రవహించి చెరువుకు చేరుతుంది. మొత్తం కాలువను కబ్జాచేసి నిర్మాణాలు చేయడంతో ప్రవహించే నీరుకు అడ్డుకట్ట వేసినట్లయింది. దీని వలన కాలువ సమీప చుట్టుప్రక్కల వరద నీరు ప్రవహించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తితిలీ, ఫైలిన్, హుద్ హుద్ వంటి తుఫానులు పునరావృతమైతే కొండ దిగువన ఉన్న ఇళ్లల్లోకి భారీ వరద నీరు చేరి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. మూడేళ్ల క్రితం ఇక్కడ నిర్మించిన గృహ యజమానులకు అప్పటి టెక్కలి సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరికలు జారీ చేయడంతో పాటు 127 అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అప్పట్లోనే నివేదిక ఇచ్చారు. ప్రస్తుతం ఆ సంఖ్య రెట్టింపు కావడంతో రెవిన్యూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అప్పట్లో అధికార దర్పంతో ఉన్న కారణంగా ఈ నిర్మాణాలు ఎవరికి పట్టలేదు. ఇదిలా ఉండగా కాలువ భూముల్లో నిర్మిస్తున్న గృహాలన్నీ పక్కాగా రిజిస్ట్రేషన్లు చేయడం విశేషం. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంనకు కేవలం రిజిస్ట్రేషన్ ఫీజు వసూళ్లు చేయడం తప్పా అది ప్రభుత్వ భూమా... ప్రైవేటు భూమా...? అన్నది నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్లు చేయించారు. ఈ వ్యవహారంలో భారీ స్థాయిలో కూడా ముడుపులు తీసుకున్నట్లు ప్రచారం ఉంది. ఉదాహరణకు సర్వేనెంబరు 28లో ఉన్న భూమిని ప్రక్క సర్వే నెంబరు జిరాయతీ భూమివి వేసి రిజిస్ట్రేషన్ చేసార. ఇదిలా ఉండగా అక్రమంగా నిర్మిస్తున్న భూములకు సక్రమంగా చేయడం కోసం మున్సిపల్ అధికారులు కూడా సహకరించారన్న ప్రచారం ఉంది. ఈ భూములకు ఎటువంటి పత్రాలు ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నా వీఎల్ (ఖాళీ స్థలాలకు పన్నులు)లు అనేక మందికి ఇచ్చారు. దీనికి విద్యుత్ శాఖ సిబ్బంది కూడా తమ వంతు ఉడుత భక్తిగా సహాయం చేయడం కొసమెరుపు. కాలువల్లో ఎటువంటి డిమాండ్ లేకపోయినా విద్యుత్ స్థంబాలు వేసి

వారి గృహాలకు విద్యుత్ సౌకర్య యోగాన్ని కల్పించి స్వామి భక్తి చాటుకున్నారు. తప్పు అని తెలిసినా అందరికీ అన్నీ ఇచ్చి చేస్తున్నామని, అధికారులు ప్రశ్నిస్తే వారి వ్యవహారాన్ని తీసుకువస్తామని నిర్మాణదారులు చెబుతుండడం విశేషం. కొద్ది రోజుల క్రితం ఇదే సర్వే నెంబరులో నిర్మిస్తున్న నిర్మాణాలను రెవిన్యూ అధికారులు కూల్చివేసారు. మరి కొన్ని పునాదులనే పీకేసారు. అయితే పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని స్పష్టమవుతోంది. పాత పట్టాలు సృష్టించి కొందరు, రిజిస్ట్రేషన్లు ఉన్నాయని మరి కొందరు ఈవిధంగా అధికారులను సైతం బెదిరింపులకు పాల్పడుతుండడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం ఆక్రమణలు గుర్తించి వారికి నోటీసులు ఇస్తున్నారు. అయితే దీనిపై నిర్మాణ దారులు తాము కోర్టులోనే తేల్చుకుంటామని చెబుతుండడం విశేషం. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైకాపా చేసిన అక్రమణలపై చర్యలు తీసుకుంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రకటించిన నేపథ్యంలో కాలువ భూములు కబ్జాలు చేసిన వారి గుండెల్లో రైళ్లు పరిగేడుతున్నాయి.

మొత్తం కాలువ ఆక్రమణలపై సర్వేచేసి గుర్తించాం... పురుషోత్తపురం-నెమలికొండ, సూదికొండ వరద కాలువ ఆక్రమణలు గుర్తించామని రెవిన్యూ సర్వేయర్ వై.గిరి తెలిపారు. ఇప్పటికే దీనిపై అధికారులకు నివేదించామని, వారి చేసిన సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరై నగరవాసుల నుంచి వినతులను స్వీకరించారు. ఉదయం 9 గంటల నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీదారులు ప్రజా దర్బార్ కు పోటెత్తారు. వ్యక్తిగత సమస్యలతో పాటు తమ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాలని, రోడ్లు డ్రైన్లు ఏర్పాటు చేయాలని, కూడుకుపోయిన డ్రైన్లను పునరుద్ధరించాలని వినతులు అందజేశారు. మున్సిపల్ మంచినీటి కుళాయిల ద్వారా కొన్ని ప్రాంతాల్లో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని అన్ని వార్డుల్లో పాటు శివారు కాలనీలకు సైతం కుళాయిల ద్వారా తాగునీరు అందించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా ఇంటి పన్ను అధికంగా వస్తుందని తమకు విధించిన ఇంటి పన్నును తగ్గించాలని పలువురు వ్యాపారస్తులు, నిరుద్యోగులు ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. ప్రజా దర్బార్ లో వచ్చిన వినతలను శాఖల వారీగా సమీక్షించి ఆయా విభాగాలు త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టేలా మున్సిపల్ కమిషనర్ తో పాటు, హెల్త్ ఆఫీసర్,ఇతర అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పెన్షన్ అందించాలని, వైద్యానికి ఆర్థిక సాయం చేయాలని, భూ కబ్జాదారులను తరిమివేయాలని, సొంతింటి కల నెరవేర్చాలని, విద్య, ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని బాధితులు ఎమ్మెల్యే శంకర్?కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ ప్రసాద రావు, నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి!

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జలుమూరు కామేశ్వరరావు(33) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఎక్సైజ్ శాఖ బదిలీల్లో భాగంగా నరసన్నపేట నుండి పాతపట్నం కు బదిలీ అయిన కామేశ్వరరావు గురువారం పాతపట్నం ఎక్సైజ్ కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు బస్సులో వెళ్తుండగా, దాహం వేస్తుందని బస్సు దిగి క్రిందకి వెళ్లారు. ఆకస్మికంగా వచ్చిన గుండె పోటుతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు కామేశ్వరరావుకు భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

యువత క్రియాశీల రాజకీయాలలోకి రావాలి : సిరిపురం

విశాలాంధ్ర-కొత్తూరు : యువత క్రియాశీల రాజకీయాలలోకి రావాలని బీజేపీ నాయుకులు సిరిపురం తేజేశ్వరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజకీయాలలో కొనసాగాలని ఆలోచన కలిగి ఉన్న యువతి యువకులు భారతీయ జనతా పార్టీ సాధారణ సభ్యత్వం తీసుకొని పార్టీలో చేరాలని కోరారు. ఈ తరం యువత అన్ని రంగాలలో ముందుంది కానీ క్రియాశీల రాజకీయాలలో మాత్రం వెనుకడుగు వేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. యువత అనుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని యువత దేశానికి వెన్నెముక లాంటి వారిని దేశం అభివృద్ధి చెందాలంటే కొత్త తరం యువత రాజకీయాలలోకి రావాలని సిరిపురం ఆ శాభావం వ్యక్తపరిచారు. పాతపట్నం నియోజకవర్గంలో యువత విశేషంగా ఉంతు రాజకీయాలలోకి వారు రావాలని అన్నారు. రాజకీయ రంగంలో యువత రాణించడానికి ఏ అవసరం వచ్చినా రాజకీయ రంగంలో తాను యువతకు అండగా ఉంటానని సిరిపురం తేజేశ్వరరావు ఒక ప్రకటనలో అన్నారు.

విశాఖ వెళ్లి ఆర్థిక సహాయం అందించిన స్పందన ఫౌండేషన్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బడేకుప్పన్నపేట కార్య స్థానంగా పనిచేస్తున్న, కేపి స్పందన ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారము కోటబొమ్మాళి మండలం సరియాబొడ్డపాడు గ్రామానికి చెందిన రోణంకి యుగంధర్ కు ఆర్థిక సహాయం చేసారు. యుగంధర్‌కు ఫైలేరియా, గత 70 రోజులుగా హాస్పిటల్ లోనే వుండి తల్లిదండ్రులు వైద్యం చేపిస్తున్నారు. ఇప్పుడు రెండు సర్జరీ లు అయ్యాయని మిగతావి పూర్తి అయ్యేంత వరకు పొట్ట గడవడానికి, మందులు ఖర్చులు కోసం స్పందన ఫౌండేషన్ ను ఆశ్రయించగా, ఆసంస్థ ప్రధాన క్రియాశీల సభ్యులు షణ్ముఖ మాస్టర్ విశాఖ కేజీ హెచ్ కి వెళ్ళి 10000 రూపాయలు అందజేశారు. ఇంతకు ముందు కూడా బాదుతులకు మూడు సార్లు విశాఖపట్నం వెళ్లి సాయం చేసామని, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సేవచేయడమే స్పందన ఫౌండేషన్ లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ సాయంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాప్రతినిధులను సమావేశాల్లో భాగస్వాములు చేయాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-నరసన్నపేట: మండల స్థాయి సమావేశాల్లో ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేయాలని ఎంపీపీ, ఆరంగి మురళీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మురళీధర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అధికారులు ప్రజా ప్రతినిధులకు గౌరవించాలన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ, మాజీ చైర్మన్, వాన వెంకట గోవిందరాజులు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రెండవ ఎరువుగా వేసే యూరియా కొత్తగా ఉందని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియాను రైతాంగానికి అందజేయాలన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు సమయంలో గన్ని బ్యాగులను, రవాణా చార్జీలు గత వైసిపి ప్రభుత్వం అందించేలా, ఈ టిడిపి ప్రభుత్వం రైతులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, చింతు అన్నపూర్ణ, ఎంపీడీవో, బొడ్డేపల్లి మధుసూదన్రావు, వైసీపీ నాయకులు, పోగోటి రాజారావు, చింతల వెంకటరమణ, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత కచేరి

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటిలో శ్రీమతి సాంస్కృతిక కళ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆమదాలవలస ఉషవానిపేట గ్రామానికి చెందిన అంతర్జాతీయ కళాకారులు జిల్లాకు సంగీతంలో వన్నెతెచ్చిన స్వర్గీయ బ్రహ్మశ్రీ మావుదూరు జగన్నాథ శర్మ కుమారులలో ఒకరైన జిల్లాకి మృదంగం ఘటం కళాకారులలో తనదైన ముద్ర వేసుకొని ఆల్ ఇండియా రేడియో విశాఖపట్నం ఏ గ్రేడ్ కళాకారులు బ్రహ్మశ్రీ మావుదూరు సూర్యప్రసాద్ శర్మ కి శ్రీమతి సాంస్కృతిక కళా సేవా సంస్థ మరియు శ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ విజయ సాయిరాజ్,ఎమ్మెల్సీ నర్తు రామారావు,కవిటి ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్,కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మాజీ సర్పంచ్ పాండవ చంద్ర శేఖర్,కరాగాన ఏకాంబరం, చందాన పూర్ణ చంద్రుడు, మొగలిపురి సీతారాం, చలపరాయి ఏకంబరం బ్రహ్మశ్రీ మావుదూరు సూర్యప్రసాద్,అధ్యక్షులు రంగాల జానకి రామ్ రెడ్డి,ఉపాధ్యక్షులు నర్తు గంగయ్య,ప్రధాన కార్యదర్శి తిప్పన ధనుంజయ రెడ్డి,ప్రచార కార్యదర్శి సిహెచ్ వినోద్, కోశాధికారి కొప్పల హేమంత్,తిప్పన దాలయ్య రెడ్డి,బోర రామారావు రెడ్డి, బచ్చు పాపయ్య రెడ్డి,మద్దెల కేశవరావు, కరగాన లక్ష్మీనారాయణ, కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు, ఇచ్చాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాలకు చెందిన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

అదమరిస్తే... అంతే...!

గొప్పిలి రహదారి గోతుల మయం..!

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మిస్తున్న రహదారులపై అధికారుల పర్యవేక్షణ లోపం వలన గోతులమయంగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారులు నిర్మించే సమయంలో నాణ్యత పాటించకపోవడం వలన తక్కువ కాలంలోనే అవి పాడైపోతున్నాయి. ఆ కోవలోకి వస్తోంది.పలాస గొప్పిలి రహదారి. తెలుగుదేశం పాలనలో 2018లో సుమారు ఆరు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన రహదారి ఆరు సంవత్సరాల లోనే పూర్తిగా నామరూపాలు లేకుండా పోయింది. పలాస నుండి గొప్పిలి వరకు నిర్మించిన ఈ రహదారిలో కొత్త ఊరు, తర్లకోట, అట్టుకోట, రెంటికోట కాలనీ, గొప్పిలి సమీపంలో రహదారి పూర్తిగా గోతులతో నిండుకుంది. వీటిని పర్యవేక్షించవలసిన రహదారి భవనాల శాఖ అధికారులు దృష్టి సారించిపోవడంతో గోతులమయంగా తయారైందని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారిలో రాత్రి సమయాల్లో భారీ వాహనాలు రాక పోకలు సాగిస్తుండడంతో పాటు ఒడిస్సా నుండి ఎక్కువ సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుండడం వలన రహదారులు పూర్తిగా గోతులమయం అయ్యాయని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట : జిల్లా ప్రజానీకానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో 2024-2029 సంవత్సరాలకు గాను ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి, మండల స్థాయి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా సమావేశానికి ఎమ్మెల్యే, రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు లేకపోవడం, ఉన్నా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేట్ భాగస్వామ్యంతో పాఠ్యాంశాలను బోధన చేసి, మెరుగైన విద్య అందించాలని అన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో రైతులు పాతకాలం పద్ధతుల్ని అవలంబిస్తున్నారని, వారందరికీ యాంత్రికరణ దిశగా అడుగులు వేయించాలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు వ్యవసాయ యంత్రాలపై శిక్షణ అందించి, ఎరువులు, పురుగుమందులు వినియోగంలో రసాయనాలను అరికట్టించి, సేంద్రియ ఎరువులు వాడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇక వైద్యం విషయానికొస్తే మీరు పేదలకు మెరుగైన వైద్యం అందటం లేదని, అర్హులైన పేదలను గుర్తించి, కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని తెలిపారు. అంతేకాక గ్రామాల్లో నిర్మాణం చేసుకున్న మరుగు దొడ్లను కొంతమంది వినియోగించక పోవడంతో గ్రామాల్లో రహదారులు దుర్గంధ భరితంగా మారుతున్నాయని అన్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు మరుగుదొడ్లపై ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకి ఎక్కువ అవుతుందని దీనిని అరికట్టాలని తెలిపారు. పాడి చెత్త, తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేసి, వాటిని ఆదర్శ రైతులకు అందించాలని కోరారు. 2047వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర, వికసిత భారత్ వైపు అడుగులు వేసేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు గుమ్మడిగా కృషి చేయాలని రమణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కింజరాపు అచ్చం నాయుడు తోపాటు కలెక్టర్, స్వప్నిల్ దినకర్ పుండక్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే, గొండు శంకర్, జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో బోర్వెల్ నిర్మాణం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం ఆకాశలఖవరం పంచాయతీ సీరపువానిపేట స్మశాన వాటికలో బోర్వెల్ నిర్మాణం పనులకు, మాజీ ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యవతి పనులను ప్రారంభించేందుకు పూజలు నిర్వహించారు. సరైన సమయంలో మంచినీరు, త్రాగునీరు అందుబాటులో లేనందువలన ఆకాశవరం పంచాయతీ నిధులతో ఈ మంచినీటి బోరు వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో డిగ్రీ మొదటి సంవత్సరం "స్పాట్ అడ్మిషన్లు ఈనెల 7, 8 తేదీలలో ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ డాక్టర్. కే. సూర్యచంద్రరావు. జాయిన్ అవ్వలనుకునే వారు 'ఒరిజినల్ సర్టిఫికెట్స్' తో కళాశాల రావాలని, ఫీజ్ 400 రూపాయలని తెలియజేశారు. అదే విధంగా ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు అపరాధ రుసుము 400o100 రూపాయలతో కూడా స్పాట్ అడ్మిషన్ లో జాయిన్ కావచ్చుని, మిగతా వివరాలకు ఆఫీసుకు వచ్చి సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కన్పరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శ్రీకాకుళంలో గతనెల 29వ తేదీన నేషనల్ యోగా ఆసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18 ఏళ్లు లోపు. పైబడిన విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న పీయూసీ, ఇంజనీరింగ్ విద్యార్థులు చెరో ఐదుగురు వంతున మొత్తం 10 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు ఈ నెల 5,6 తేదీల్లో కర్నూలులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఏవో ముని రామకృష్ణ, డీన్ కార్ల మోహనకృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి. యోగా విభాగాధిపతి ఈశ్వరరావు తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఆలిండియా జూనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ పోటీలకు అంపైర్‌గా శరత్

విశాలాంధ్ర - కవిటి: ఈనెల 3 వ తేదీ నుండి 11వ తేదీ వరకు విజయవాడలో జరుగు ఆలిండియా జూనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ పోటీలకు అంపైర్ గా తుంగాన శరత్ వ్యవహరిస్తారని ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈనెల 3 వ తేదీ నుండి 11వ తేదీ వరకు విజయవాడలో జరుగు ఆలిండియా జూనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ పోటీలకు అంపైర్ గా వ్యవహరించుటకు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి నుండి తుంగాన శరత్ కు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా శరత్ కు ఉషోదయ యువజన సంఘం మరియు ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేశారు.

గ్రామాలలో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి: గ్రామాల్లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్సీ నర్తు రామారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం 15వ ఆర్థిక సంఘం నిధులు మూడు లక్షల రూపాయలు వెచ్చించి కొజ్జారియా గ్రామంలో డ్రైనేజీ పనులకు ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రీడల్లో ప్రోత్సహించాలి

జనసైనికుడు జీరు హరి

విశాలాంధ్ర-కవిటి: యువతకు క్రీడల్లో ప్రోత్సహించాలని తెలుగుదేశం మండల పార్టీ కార్యదర్శి బెందాళం తిరుమల కుమార్, జనసైనికుడు జీరు హరి అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి కొత్తూరు గ్రామానికి చెందిన జనసైనికుడు జీరు హరి అదే గ్రామానికి చెందిన హనుమాన్ క్రికెట్ క్లబ్ టీం సభ్యులకు టీ షర్ట్ లు డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సత్యనారాయణ, గ్రామపెద్దలు, సంగారు కామరాజు, కూటమి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కుసుంపురంలో భవాని దీక్షలు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కుసుంపురం గ్రామంలో శరన్న నవరాత్రి దీక్షలు గురు భవాని మోహన్ దొళాయి అధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా భవాని సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సంగీతా కచేరీ నిర్వహించారు.గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు శివ బిసాయి పదవీ విరమణ సందర్భంగా శివ బిసాయికు ఉద్దానం కళాకారులకు ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

భారీ వాహనాలు ప్రవేశం నిలుపుదల చేయాలి

కాశీబుగ్గ సిఐ డి.మోహన్‌రావుకు జనసేన వినతి

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లోకి గత కొంత కాలంగా భారీ లారీలు ప్రవేశిస్తున్నాయని వీటిని అరికట్టాలని పలాస నియోజకవర్గం జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కాశీబుగ్గ సిఐ డి.మోహన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీపురం టోల్ రుసుంను చెల్లించవలసి వస్తోందని దీనిని ఎగ్గొటెందుకు జాతీయ రహదారి నుండి దారి మళ్లించి కాశీబుగ్గ పాత జాతీయ రహదారి లోకి ఎటువంటి అనుమతి లేని భారీ వాహనాలు ప్రవేశిస్తుండటం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు విస్తరణ వలన అంతంత మాత్రంగా ఉన్న రోడ్లు పాడైపోతున్నాయని దీనికి తోడు ట్రాఫిక్ జాం అవుతోందన్నారు. పలాస రైల్వే గేటు దగ్గర ప్రజల గంటల కొద్ది పడిగాపులు కాస్తున్నారని, చదువుకునే విద్యార్థులు రోడ్ దాటేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రోడ్ ప్రమాదాలు కూడా అధికం అవుతున్నాయని ఈ విషయమై జనసేన పార్టీ గత కొంత కాలంగా సామాజిక మాధ్యమాల్లో ప్రస్తావించడం జరిగిందని గుర్తు చేశారు. పట్టణాల్లోకి భారీ వాహనాలు రాకుండా నియంత్రించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పలాస నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కోన కృష్ణారావు, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు గిరీష్ శ్రీకాంత్,తుంగాన దేవ ,ప్రదీప్, పత్తి ఉదయ్ కిరణ్, తదితరులు ఉన్నారు.

ఐతమ్ ఉచిత పాస్పోర్టు మేలా

విశాలాంధ్ర-టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్దుల కోసం లండన్లో కేంద్ర కార్యాలయం గల లియో గ్లోబల్ ఓవర్సీస్ అనే సంస్థ శుక్రవారం ఉచిత పాస్పోర్టు మేళాను నిర్వహించి వందకు పైగా స్లాట్లను బుక్ చయించిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరరావు తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్య, ఉద్యోగాల్లో స్థిరపడాలకున్న విద్యార్థులకు సహాయం చేయడంలో భాగంగా లియో సంస్థ తమ సిబ్బందితో వచ్చి రోజంతా పనిచేసిందన్నారు. ఉచిత పాస్పోర్టు మేళా వల్ల విద్యార్థుల సమయం, డబ్బు ఆదా అయినట్టైందన్నారు.

ఐతమో లియో ఎంఒయు: విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాది అవకాశాలు గూర్చి ఐతమ్ విద్యార్థుల్లో నెలకొన్న పలు అనుమానాలను నివృత్తి చేసి సరైన మార్గనిర్దేశనం చేసేందుకు భవిష్యత్లో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుటకు లియోగ్లోబల్ ఓవర్సీస్ సంస్థతో ఐతమ్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎంఒయులో ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు, లియోగ్లోబల్ ఓవర్సీస్ అంతర్జాతీయ అడ్మిషన్ మేనేజర్ వాసవి కోన, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్.శ్రీనివాసరావు, చీఫ్ డెవలప్మెంట్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ సతీష్, మేనేజర్ కె.రాజేంద్ర,ఐతమ్ అసోసియేట్ డీన్, కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ వై.యుగంధర్, ఫ్యాకల్టీ కె.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డా. అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డుకు ఎంపికైన పద్మావతి జూనియర్, డిగ్రీ కళాశాల

విశాలాంధ్ర- నరసన్నపేట : స్థానిక పద్మావతి జూనియర్ కళాశాల, డా. ఏ.పీ.జే అబ్దుల్ కలాం ప్రతిభా అవార్డుకు ఎంపిక అయ్యింది. శుక్రవారం సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్(ఎస్.పి.టి.ఎల్.ఓ) ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు, డా.పి. నాగయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారని పద్మావతి జూనియర్ కళాశాల డైరెక్టర్, సిహెచ్. దుర్గాప్రసాద్ తెలిపారు. కళాశాల విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనలో, సేవా కార్యక్రమాల్లో, క్రీడా రంగాల్లో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు పద్మావతి జూనియర్ కళాశాలకు ఈ అవార్డు దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్, సిహెచ్. దుర్గా ప్రసాద్ కు ఎ.స్పి.టి.ఎల్. వో అభినందనలు తెలియజేసింది. ఈనెల అక్టోబర్ 5వ తేదీ అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా, ఈనెల 15వ తేదీన డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గుంటూరులోని ఈ అవార్డును, కళాశాల డైరెక్టర్కు అందజేస్తామని తెలిపారు. పద్మావతి జూనియర్ కళాశాలకు డాక్టర్ అంబేద్కర్ నేషనల్ ప్రతిభ అవార్డు రావడం అభినందనీయమని పట్టణంలోని పలు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు అన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన కలిశెట్టి

విశాలాంధ్ర-రణస్థలం : విజయవాడలో ఐటీ మంత్రి లోకేశ్‌ను కలిసిన విజయనగరం ఎంపీ కలిశెట్టి - నియోజకవర్గ సమస్యలపై లోకేశ్ తో చర్చించిన ఎంపీ కలిశెట్టి - విజయనగరం జిల్లాలోని పాఠశాలలను అభివృద్ధి చేయాలన్న ఎంపీ - రణస్థలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

7 నుంచి అంబేడ్కర్ వర్సిటీ, అనుబంధ కళాశాలలకు దసరా సెలవులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ, అనుబంధ కళాశాలలకు ఈ నెల 7 నుంచి 12వ తేదీ వరకు దసరా సెలవులను ప్రకటించారు. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈనెల 14వ తేదీ నుంచి యథావిధిగా తరగతులు ప్రారంభమవుతాయన్నారు.